శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# జూన్ 4,5 తేదీలలో జిల్లాలో పెన్షన్, జిపిఎఫ్ కేసుల అదాలత్



**నెల్లూరు కలెక్టరేట్, మే 24, ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న పెన్షన్ కేసులు, జిపిఎఫ్ కేసులను సమీక్షించి పరిష్కరించడానికి జూన్ 4,5 తేదీలలో నెల్లూరు, వింజమూరులలో పెన్షన్, జిపిఎఫ్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షనర్లు, జిపిఎఫ్ చందాదారులకు సేవలను సకాలంలో సమర్థవంతంగా అందించడం కోసం జిల్లాలోని డిడిఒలకు విజయవాడ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం వారు అవగాహన కల్పిస్తారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పెన్షన్ కేసులు, జిపిఎఫ్ కేసులను సమీక్షించి పరిష్కరించడానికి, జూన్ 4న నెల్లూరులో 5 వ తేదిన వింజమూరు లో పెన్షన్ అదాలత్ నిర్వహిస్తారన్నారు. ఇందుకుగాను జిల్లా ట్రెజరీ అధికారిని నోడల్ అధికారిగా నియమిస్తున్నట్లు వివరించారు. కావున పెండింగ్‌లో ఉన్న పెన్షన్ కేసులు / జిపి ఎఫ్ కేసులను పరిష్కరం పొందేందుకు పెన్షనర్లు మరియు జిపిఎఫ్ చందాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నా రు. జిల్లాలోని అన్ని శాఖల డిడివోలు వారి సిబ్బందికి తెలియపరచాలని కోరారు.

## పార్టీ కోసం కష్టపడే వారికి పదవుల్లో ప్రాధాన్యత

- మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి



**నెల్లూరు మే 24, ప్రభాతవార్త** ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి పార్టీ కోసం కష్టపడి వారికే పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. మెడికల్ కాలేజీలో ని క్యాంపు కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు క్లస్టర్ ఇన్‌ఛార్జీ లు ముఖ్య నేతలతో ఆయన సమీక్ష నిర్వహించారు. సిటీ పరిధిలోని ఐదు దేవాలయాల కమిటీ ఛైర్మన్‌లు, పాలక మండలి సభ్యులు ఎంపికపై కసరత్తు చేశారు. అందరి అభిప్రాయాలను తీసుకొని పారదర్శకంగా పదువుల్లో ప్రాధాన్యత ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అన్ని కులాలు తనకు సమానమేనని వాఖ్యానించి మంత్రి నారాయణ, పదవుల కేటాయింపుల్లో మహిళలకు సముచిత స్థానం కల్పిస్తానన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పకుండా మంచి పదవులే వస్తాయని భరోసా ఇచ్చారు. పదవులు వచ్చిన వారు దాన్ని అలంకారప్రాయంగా కాకుండా బాధ్యతగా స్వీకరించాలన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్షలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, నగర అధ్యక్షులు మామిడాల మధు, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కడపలో జరిగే మహానాడుపై మంత్రులు సమీక్ష

- రికార్డు స్థాయిలో అభిమానులు తరలివస్తారని వెల్లడి



**నెల్లూరు, మే24, ప్రభాతవార్త-వైద్యం** కడపలో 27 నుంచి జరిగే మహానాడుకు జిల్లా నుంచి భారీ స్థాయిలో కార్యకర్తలు వస్తున్నారని అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పక్కాగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ వెల్లడించారు. మంత్రి నారాయణ నివాసంలో ఆనం రామనారాయణరెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను వారిద్దరూ చర్చించుకున్నారు. రాష్ట్ర మహానాడుకు జిల్లా నుంచి 50 వేల మంది తరలివస్తారని అంచనా వేశారు. అందుకు సంబంధించిన రవాణా సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. అవసరమైన మేరకు ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలను సైతం అద్దెకు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. మహానాడుకు వచ్చే నేతలు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళిక రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు నిర్వహిస్తున్నారని, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నెల్లూరు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటి ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి వియభాస్కర్‌రెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, సోమశీల ప్రాజెక్టు ఛైర్మన్ కేశవ చౌదరి, టీడీపీ నేత బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీజ్‌ను కలిసిన మౌలానా ముష్తాక్ అహ్మద్

- మహానాడులో పార్లమెంట్ నుంచి 2 వేల మంది ప్రతినిధులు
- 3వ రోజు బహిరంగ సభలో 50 వేల మంది
- షేక్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, ఏపీ వక్ఫ్‌బోర్డు ఛైర్మన్



**నెల్లూరు, మే24, ప్రభాతవార్త- వైద్యం** మహానాడు జన సమీకరణకు నెల్లూరు నగర నియోజకవర్గ పరిశీలకునిగా విచ్చేసిన ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మౌలానా ముష్తాక్ అహ్మద్ నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, ఏపీ వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్‌ను హరనాథపురంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు వారు మహానాడు జనసమీకరణపై, పలు రాష్ట్ర కీలక అంశాలపై చర్చించారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కడపలో జరుగు మహానాడు లో మొదటి రెండు రోజులు నెల్లూరు పార్లమెంట్ నుంచి 2 వేల మంది పీరటన ప్రతినిధులు పాల్గొంటారని, 29వ తేదీ నాడు జరుగు బహిరంగ సభలో నెల్లూరు పార్లమెంట్ నుంచి 50 వేల మంది పాల్గొంటారని తెలిపారు. వారితో పాటు జిల్లా మైనార్టీ అధ్యక్షులు మైనుద్దిన్, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యనిర్వహక కార్యదర్శి అబుబాకర్, దూదేకుల సాధికార సమితి పార్లమెంట్ కన్వీనర్ సుబహాన్ భాష తదితరులు ఉన్నారు.

## నందివాహనంపైన కొలువుతీరిన కామాక్షితాయి



**బుచి ్చ మే 24 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడ గ్రామంలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి నందివాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. పరమేశ్వరుడికి ప్రీతిపాత్రమైన వాహనం నందివాహనం ఈ వాహనంపైన స్వామి వారు అమ్మవారు భక్తులకు దర్శనమివ్వగా భక్తులు నందిసేవ ఉత్సవంలో అమ్మవారిని స్వామి వారిని దర్శించుకొని పరవశించారు. స్వామి వారిని గజమాలలతో అలంకరించారు. మేళతాళాలు, పెద్ద ఎత్తున బాణాసంచిని కాలుస్తు స్వామి వారి గ్రామోత్సవం సాగింది. ఉదయం స్వామి వారు గిన్నెభిక్ష ఉత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. వెండినందిసేవ ఉభయకర్తలుగా నూకలపాటి రంగమ్మ, స్పెసిఫిక్ ఎండోమెంట్ వారు వ్యవహరించారు. గిన్నెభిక్ష ఉత్సవానికి నెల్లూరుకి చెందిన అడ్వకేట్ సి. విక్రమ్ వ్యవహరించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి , సేవా కమిటి ఛైర్మన్ తిరువూరు అశోక్‌రెడ్డి, కనపర్తి నాగేంద్ర, తిరువాయిపాటి నందకుమార్, ముంగర సుధాకర్, శ్రీశైల శశిశేఖ ర్‌శర్మ, పాలూరు చాముండేశ్వరీ, కొల్లపూడి శారద, పెన్నతూరు సుమలత, గంద్రకోట రమాదేవి, జొ న్నలగడ్డ వరలక్ష్మి, ఇమ్మడిశెట్టి సౌజన్యలక్ష్మి పర్యవేక్షించారు.

**నేడు రథోత్సవం** శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రథోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గోని స్వామి వారిని అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మే 24 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండ రామ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాతకా లమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని అత్యంత వైభవ ంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీ సీ ఛైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి దంపతులు, భక్తులు ఉన్నారు.

# సేవా దృక్పథం కలిగిన వ్యక్తి ఎంపీ అవడం మన అదృష్టం

- ఎమ్మెల్యే ఇంటూరి
- వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లింగసముద్రం, అమృతధార వాటర్ ప్లాంట్ల ప్రారంభం





**కందుకూరు, మే 24, ప్రభాతవార్త** సేవా దృక్పథం కలిగిన వ్యక్తి మన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన లింగసముద్రం కేఆర్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వీపీఆర్ ట్రస్టు ద్వారా ఏర్పాటు చేసి వీపీఆర్ అమృతధార వాటర్ ప్లాంట్‌ను శనివారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా పాఠశాల ఆవరణకు చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేకు పాఠశాల విద్యార్థులు కోలాటంతో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. మహిళలకు బిందెలతో నీటిని స్వయంగా అందించారు. వాటర్ ప్లాంట్ భవన నిర్మాణ దాత, పాఠశాల పూర్వ విద్యార్థి అంగులూరి నరసింహారావును ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కందుకూరులో ఇప్పటి వరకు ఒక వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని, ఇప్పుడు మరో రెండు వాటర్ ప్లాంట్లను ప్రారంభించామన్నారు. కందుకూరు నియోజకవర్గానికి ప్రాధాన్యతనిస్తూ మరో 10 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. అవి వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ వల్ల అటు విద్యార్థులతో పాటు గ్రామస్తులకు కూడా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. దాదాపు 2000 మందికి మేలు జరుగుతుందని తెలిపారు. లింగసముద్రం మండలం తమకు మంచి మెజార్టీ ఇచ్చి గెలిపించిందని, ఈ ప్రాంత అభివృద్ధికి తప్పకుండా కట్టుబడి ఉన్నామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయనున్నారని వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న వాటిని తట్టుకుని సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. ఆగష్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. పాత, కొత్త నాయకులందరూ కలిసి సమన్వయంతో ముందుకు సాగాలని, ఏమైనా చిన్న సమస్యలుంటే పరిష్కరించుకుని 2029 ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మంచి సేవా దక్పథం కలిగిన పెద్దలు మన ఎంపీగా ఉండటం మన ప్రాంత అదృష్టమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వాటర్ ప్లాంట్ ద్వారా దాదాపు 2000 మందికి ప్రయోజనం ఉంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని రెండు సమానంగా అందించడంలో కృషి చేస్తున్నారని తెలిపారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి చేయడమే తన ముందున్న ఏకైక లక్ష్యమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రస్తావించిన పలు సమస్యలను పరిష్కరిస్తానని ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లింగ సముద్రం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, పార్టీ నాయకులు అడపా రంగయ్య, బింకం శేషయ్య, అర్ధాకుల బాబు, అడపా నరసయ్య, వంకాయలపాటి మాల్యాద్రి, కిలారి కొండయ్య, గూడూరి కల్పన, బోయిళ్ళ కొండపనాయుడు, నీలం బ్రహ్మారెడ్డి, మద్దెల రామారావు, గొర్రెపాటి సాంబయ్య, పూరిమెట్ల గురునాథం, జనసేన నాయకులు అంగులూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నల వర్షం :

### 34 అభివృద్ధి పనులకు ఆమోదం



**బుచ్చి మే 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజా అద్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమీషనర్ బాలకృష్ణ అభివృద్ధి నివేదిక వినిపించారు. అనంతరం 34 అభివృద్ధి పనులకు ఏకగ్రీవంగా కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. అనంతరం కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి మాట్లాడుతు మున్సిఫల్ కార్మికుల పేరుతో వారికి తెలియకుండా బిల్లులు చేసుకున్నారని దానిపైన విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కౌన్సిలర్ షేక్.షాహుల్ మాట్లాడుతు ముంబాయి రహదారికి ఇరువైపుల డ్రైన్లు మనుషులతో తీయించాలని ఆయన కోరా రు. కౌన్సిలర్ షేక్ షకిలాబే గం మాట్లాడుతు ప్రస్తుతం వర్షాకాలం ఈ సమయంలో డ్రైనేజిలు పూడికతీత ప్రొక్లేన్‌లతో తీయిస్తే చాలా ఇబ్బంది కరమని అన్నారు. మనుషుల చేత పూడిక తీయించాలని అన్నారు. కౌన్సిలర్ బిట్రగుం ట ప్రమీలమ్మ సీనియర్ కార్మికులను ఆబ్‌కాస్‌లో చేర్పించాలని డిమాండ్ చేశారు. ఈవిషయంలో కొద్దిసేపు వాదనలు జరిగాయి. అనంతరం కమీషనర్ బాలకృష్ణా మాట్లాడుతు ప్రతి కౌన్సిల్‌లో ఒక కమీటి వేయడం జరిగిందని ఆ కమీటికి ఛైర్మన్‌గా కౌన్సిలర్ వ్యవహారిస్తారని అన్నారు. కౌన్సిలర్ ఆమోదంతోను వారు సూచించిన కాంట్రాక్టర్ ద్వారా పనులు చేయించ డం జరుగుతుందని చెప్పారు. అనంతరం ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ మాట్లాడుతు నగర పంచాయి తీకి సహకారం అందిస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. నగర పంచాయితీలో కౌన్సిలర్లందరు సమానంగా 34 అభివృద్ధి పనులు చేప డుతున్నట్లు ఆమె తెలిపారు. వైస్ ఛైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, పఠాన్ నస్రీన్, కౌన్సిలర్లు పాల్గోన్నారు.



## యువ ఇంజనీర్లకు ఎల్.టి.పి లుగా అవకాశం

- కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మే 24 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రణాళికాబద్ధమైన భవనాల నిర్మాణాలను రూపొందించేందుకు అర్హులైన యువ సివిల్ ఇంజనీర్లను లైసెన్స్ డ్ టెక్నికల్ పర్సన్ (ఎల్.టి.పి) గా శిక్షణ అందించనున్నామని కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు. రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ సూచనల మేరకు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని కమిషనర్ శనివారం నిర్వహించారు. సివిల్ ఇంజనీర్ పట్టభద్రులను నగర నిర్మాణంలో భాగస్వామ్యం చేస్తూ ఎల్టిపీలుగా పూర్తిస్థాయిలో తీర్చిదిద్దనున్నామని తెలిపారు. ఎల్టిపిలుగా శిక్షణ పొందిన అనంతరం నగరపాలక సంస్థ పరిధిలోని నూతన భవనాల నిర్మాణానికి అవసరమైన ప్లాను, అనుమతులు తదితర పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన వివిధ అంశాలలో వారి సేవలను వినియోగించనున్నామని, ఎల్టిపీ ల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి ప్రజలందరికీ అందుబాటులో ఉంచుతామని కమిషనర్ తెలియజేశారు.

## మీ ఎమ్మేల్యేపైన కంప్లయింట్ ఉంటే నాకు చెప్పండి

### ఆకట్టుకున్న ఎంపి వేమిరెడ్డి ప్రశంగం



**బుచ్చి మే 24 ప్రభాతవార్త** నేను..... ఎంపిని.... మీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపైన ఏమైనా కంప్లయింట్ ఉంటే నాకు చెప్పండి అంటు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆసక్తికరంగా మాట్లాడి ప్రజల మనస్సులు ఆకట్టుకున్నారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని మునులుపూడి గ్రామంలో విపిఆర్ వాటర్ ప్లాంట్ ప్రారింభిన సభలో ఆయన మాట్లాడుతు నేను రాజకీయాలలో రాక మునుపే ప్రజలక దాహార్తిని తీర్చేందుకు వాటర్ ప్లాంట్లు పెట్టానని అన్నారు. ఉదయగిరి సమీపంలో కిడ్నీ వ్యాధితో బాదపడుతున్న ప్రజల్ని చూసి అక్కడ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే జిల్లాలో 170 వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ ప్లాంట్‌లన్ని మేమే నిర్వహిస్తున్నామని తెలిపారు. వాటర్ ప్లాంట్‌లో ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని అన్నారు.

అలాగే విపిఆర్ పౌండేషన్ ద్వారా ట్రై సైకిళ్ళు కూడా ఇచ్చినట్లు తెలిపారు. ఎవ్వరైనా అవసరం ఉంటే పౌండేషన్ తరపున ఇస్తామని తెలిపారు. గ్రామస్తులను చూస్తుంటే ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు మనులుపూడి , రెడ్డిపాళెం గ్రామంలో నన్ను ఎంతో మంచి మెజార్టీతో గెలిపించారు. మీరుణం తీర్చుకుంటానని అన్నారు. ఈ గ్రామంలో మురళీ అనే విలేఖరు తన సొంత నిధులతో వాటర్‌ప్లాంట్ కోసం గదిని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఆయన అందరికి ఆదర్శనీయమని అన్నారు. ఈ సందర్బంగా మురళీని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, ఛైర్‌పర్సన్ మోర్ల మురళీ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ శ్రీహరి, ట్రాన్స్‌కో ఏడి సతీష్, జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి , టిడిపి టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, రూరల్ అద్యక్షులు జగదీష్, సీనియర్‌నాయకులు ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణా, సూరా శ్రీనివాసులురెడ్డి, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, దొడ్ల కోదండరామిరెడ్డి, రెడ్డిపాళెం సర్పంచ్ వెంకటరమణారెడ్డి, మునులపూడి నాయకులు వెంకురెడ్డి , సుబ్బారెడ్డి, పెంచలరెడ్డి, దశరద్ పలువురు టిడిపి నాయకులు పాల్గోన్నారు.

## రెండిళ్లల్లో వరుస దొంగతనాలు





**వింజమూరు, మే 24, ప్రభాతవార్త** వింజమూరులోని గాయత్రీ నగర్‌లోని మద్దూరి చంద్రశేఖర్‌రెడ్డి ఇంటిలో, ప్రసన్న రెడ్డి నగర్‌లోని సోమిశెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఉపాధ్యాయుని ఇంటిలో ఒకే రోజు వరుస దొంగతనాలు జరిగాయి. కలిగిరి సీఐ పి.వెంకట నారాయణ సంఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ఇంటిలో దేవుని గదిలో ఉన్న 30సవర్ల బంగారం, 13 వేల రూపాయల నగదు దొంగతనానికి గురైనట్లు ఆయన తెలిపారు. వెంకటేశ్వర్లు శుక్రవారం సాయంత్రం దైవ దర్శనం కోసం జొన్నవాడకి వెళ్లారు. తిరిగి శనివారం ఉదయం 6గంటలకు ఇంటికి రాగానే తలుపులు పగలగొట్టి ఉండడం గమనించారు. లోపలికి వెళ్లి పూజ గదిలో చూడగా బ్యాగ్‌లో ఉంచిన 30 సవర్ల బంగారం చోరీకి గురైనట్లు గమనించి అలాగే బీరువా పగలగొట్టి ఉండటం కూడా చూడగా అందులో ఉన్న 13000 రూపాయల నగదు చోరీకి గురైనట్లు గమనించారు. వెంటనే సమాచారాన్ని పోలీసులకు తెలియజేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అలాగే గాయత్రీ నగర్‌లోని మద్దూరి చంద్రశేఖర్ రెడ్డి ఇంటిలో దేవుని దగ్గర ఉన్న దీపారాధనకు సంబంధించిన వెండి వస్తువులను దొంగిలించారు. సుమారు పది వేల రూపాయలు విలువ ఉంటుందని ఆయన తెలిపారు. సందర్భంగా సీఐ విలేకర్లతో మాట్లాడుతూ కలిగిరి సర్కిల్ పరిధిలో ప్రజలు తమ ఇళ్లలో లేనప్పుడు తమ జాగ్రత్త వహించి వెళ్లాలన్నారు. వెళ్లే సమయంలో పోలీసు వారికి సమాచారం ఇచ్చినట్లయితే పరిస్థితి బాగుంటుందని లేదా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని ఉంటే ఇటువంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. గత రెండు నెలల నుండి ఎస్సై వీర ప్రతాప్ గ్రామంలో పలు దఫాలుగా దొంగతనాలు జరుగుతాయి. జాగ్రత్త అని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పదే పదే తెలియజేసినట్లు తెలిపారు. పోలీసు హెచ్చరికలను పాటిస్తూ తగిన జాగ్రత్తలు వహించినట్లయితే దొంగతనాలు నియంత్రించుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ విలువైన వస్తువులు నగదు ఇంట్లో జాగ్రత్తగా భద్రపరుచుకుంటూ సమీపంలోని పోలీసు స్టేషన్‌లో సమాచారం తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తులకు వస్త్రాలు పంపిణీ



**కలువాయి మే 24 ప్రభాతవార్త :** మండలంలోని కుల్లూరు గ్రామంలో శనివారం గ్రామస్తులకు కార్యక్రమాన్ని మాజీ శాసనమండలి సభ్యులు మాదాసు గంగాధరం, నళినమ్మ దంపతుల ఆద్వర్యంలో నిర్వహించారు. మాదాసు గంగాధరం మాతృమూర్తి మాదాసు వెంకట నరసమ్మ వర్ధంతిని పురస్కరించుకొని గత 35 సంవత్సరాల నుండి ఈకార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది.

## పని ప్రదేశంలో మహిళల లైంగిక వేదింపులపై అవగాహన సదస్సు



**కందుకూరు, మే24, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు కందుకూరు న్యాయ స్థానంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ ఆధ్వర్యంలో కార్యక్షేత్ర మహిళా లైంగిక వేదింపులు నివారణ, నిషేధంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పని చేసే ప్రదేశంలో జరుగుతున్న మహిళలు ఎదుర్కొంటున్న లైంగిక వేదింపులను వివరించారు. నివారణ చర్యలు, శిక్షలను గురించి వివరించారు. కార్యక్షేత్రంలో మహిళలకు వేదింపులు ఎదురవడంతో స్త్రీల సమానత్వం స్వేచ్ఛకు భంగం కలుగుతుందన్నారు. ప్యానెల్ న్యాయవాది జే.వసంతలక్ష్మి, న్యాయవాదులు ఎం.మనోహర్, పాటకూరి కోటయ్య, పారా లీగల్ వాలంటీర్లు గడ్డం వెంకటరావు, గంగుల హరిబాబు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయిలో ప్రధమ స్థానం సాదించిన విద్యార్థిని అఫ్రీన్‌తాజ్‌కు నగదు అందజేత



**చేజర్ల మే 24 ప్రభాతవార్త :** ఆత్మకూరు డివిజన్ స్థాయిలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రధమస్థానం సాధించిన లుంబినీ ప్రవేటు విద్యాలయం విద్యార్థిని షేక్ అఫ్రీన్ తాజ్‌కు శనివారం నగదు అత్మకూరులో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లుంబిని పాఠశాల విద్యార్థిని షేక్ అఫ్రీన్ తాజ్‌కు 6 వందల మార్కులుగాను 596 మార్కులు సాధించడంతో సాంబశివరావు చారిటబుల్ ట్రస్టు అధినేత కంచి పరమేశ్వర్‌రెడ్డి 25000 నగదు బహుమతిని అందజేశారు. నగదు అందజేసి విద్యార్థిని అభినందించారు. లుంబిని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు,ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కంచి పరమేశ్వర్‌రెడ్డి కృతజ్ఞతలు లుంబిని యాజమాన్యం బి .రమేష్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విదార్థులు తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## లోక్‌అదాలత్‌పై అవగాహన పెంచుకోవాలి



**కావలిరూరల్, మే24 ప్రభాతవార్త :** లోక్‌అదాలత్‌పై అవగాహన పెంచుకుని కక్షలు, కార్పణ్యాలులేని సమాజాన్ని నిర్మించు కోవాలని లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి తెలియ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడారు. కోర్టుకు రాని కేసులు, పెండింగ్‌కేసులు, ఖర్చు, కాలయాపన లేని, అప్పీలు లేని అంతిమతీర్పులను లోక్‌అదాలత్‌లో ఇవ్వడం జరు గుతుందని తెలియచేశారు. కావలి న్యాయస్థానాల న్యాయ మూ ర్తుల ఆధ్వర్యంలో కావలిలో జరుగు లోక్‌అదాలత్‌లో కక్షిదా రులకు సత్వరన్యాయం జరుగుతుందని తెలియచేశారు. లోక్‌అ దాలత్‌లో నిరుపేదలకు, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత న్యాయ సహాయం, న్యాయసలహాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియచేశారు. కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కొరకు ఈ లోక్‌అదాలత్ సేవలను వినియోగించుకుని ప్రశాంతంగా జీవించాలని తెలియచేశారు.

## ఆల్ ఇండియా 15వ ర్యాంకు సాధించిన నక్షత్ర ఐఐటీ అకాడమీ విద్యార్థినీ



**కందుకూరు, మే24, ప్రభాతవార్త :** పట్టణంలోని నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ శనివారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ పేపర్-2 బీఆర్కే పరీక్షా ఫలితాల్లో ఆలిండియా 15వ ర్యాంకు సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. నక్షత్ర ఐఐటీ అకాడమీ విద్యార్థిని కే.శ్రీజ 99.71 పర్సంటైల్‌తో ఆల్ ఇండియా 15వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జరిగిన అబినందన కార్యక్రమంలో డైరక్టర్లు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యాసంస్థకు గుర్తింపు తీసుకురావడానికి సహకరించిన మా విద్యార్థులకు పేరెంట్స్ వారి శ్రేయోభిలాషులకు, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు. మాకు అన్ని వేళలా సహకరిస్తున్న ఆత్మీయులైన మా కళాశాల యాజమాన్యం కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నక్షత్ర ఐఐటీజేఈఈ అకాడమీ డైరక్టర్లు పి.శ్రీనివాసులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయగిరిలో తాగునీటి ట్యాంకు శుభ్రంగా లేదు



**ఉదయగిరి, మే24, ప్రభాత వార్త :** ఉదయగిరి గ్రామాలలో రక్షిత మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయకపోవడంతో వ్యాధులు ప్రభలుతు ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల ట్యాంకులను శుభ్రం చేయాల్సి ఉన్న అంతం తమాత్రంగానే చేసున్నారని వాపోయారు. ప్రజలు ఫిర్యాదు చేసే తప్పు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు స్పందించి ట్యాంకులలో క్లోరినేషన్ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉదయగిరిలో మళ్లీ మారిన వాతావరణం

**ఉదయగిరి, మే24, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలో వరుసగా ఆరవ తేదీ నుండి వాతావరణ మారింది. ఉదయం నుంచి ఎండగా ఉండి మధ్యాహ్నం ఒక్క సారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. గత కొన్ని రోజులుగా డ్రైవర్ ఎండతో అల్లాడిపోతున్న ప్రజలకు ఇటీవల కురుస్తున్న వర్షాలు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి. నెల్లూరు జిల్లాలో దాదాపు అన్ని మండలాల్లో అన్ని గ్రామాలలో ఒక మోస్తరు వర్షం కురవడంతో ప్రజలు ఎంతో ఇటీవల కాలంలో ఎంతో ఉపశమనం పొందారు.

# అంకమ్మతల్లి ఆలయంకు ట్రస్టు బోర్డు ఏర్పాటు: ఎమ్మెల్యే


### ఆలయం రూముల ఆదాయం రూ.2,84,000






**కందుకూరు, మే24, ప్రభాతవార్త :** పట్టణంలోని గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లి ఆలయానికి త్వరలో ట్రస్టు బోర్డు ఏర్పాటు చేసి భక్తుల సహకారంతో అభివృద్ధి చేస్తామని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం జనార్ధన స్వామి కళ్యాణ మండపంలో దేవస్థానం రూముల వేలం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూములు నిర్మాణం ద్వారా రూ2,84,000 రూపాయలు ఆదాయం వచ్చింది. ఆలయానికి పడమర వైపు, దక్షిణం వైపు ఉన్న స్థలంలో రూములు నిర్మించేందుకు వేలం నిర్వహించగా ఈ మొత్తం 24 రూములు నిర్మాణానికి బహిరంగ వేలం జరగగా సుమారు యాభై మంది వరకు వ్యాపారులు పోటీ పడ్డారు. ఎవరికి వారు స్వచ్ఛందంగా ఇష్టపూర్వకంగా రూముల స్థలాలను పాడుకున్నారు. హెచ్చు పాట దారునికి స్థలాలను అధికారులు కేటాయించారు. కార్యక్రమంలో ఎండోమెంట్ డీసీతో సహా స్థానిక ఈవో, పలువురు దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పబ్లిక్ ఆక్షన్‌ను స్వయంగా తిలకించారు. అమ్మవారి ఆలయానికి రూముల ద్వారా నెలకు ఇంత మొత్తంలో ఆదాయం వస్తుండటంతో ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరెన్ని అనుకున్నా అమ్మవారి ఆలయం అభివృద్ధి ఆగదని తేల్చిచెప్పారు. ప్రస్తుతం రూముల ద్వారా నెలకు సమకూరే నగదు దేవాలయానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అంకమ్మ తల్లి అమ్మవారు అందరికి దేవత అని కందుకూరు ప్రజల ఇలవేల్పు అని అన్నారు. అమ్మవారి ఆచార మంతులు ముందుండాలని, వారికే పెద్దపీట వేస్తామని తెలిపారు. అందరి సూచనలు మేరకు మాత్రమే ఆలయ స్థలంలో రూములు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అమ్మవారి తిరునాళ్ళకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. అపోహలు మాని ఆలయం అభివృద్ధికి సహకరించాలని విన్నవించారు. ప్రతి నెల రూములపై వచ్చే ఆదాయంతో అందరం కలిసి ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందామని సూచించారు.

## పలు వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే



**కందుకూరు, మే24, ప్రభాతవార్త :** పట్టణంలోని సంతోష్‌నగర్‌కు చెందిన జనాబ్ షేక్ గౌస్ భాషా కుమారుడు షేక్ ఖలీల్ వివాహం సందర్భంగా శనివారం షాది ఖానా వద్ద జరిగిన మంజా కార్యక్రమానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. అలాగే గుడ్లూరు మండలం కొత్తపల్లి గ్రామంలో జాజుల కొండయ్య కోటేశ్వరమ్మ కుమారుడు నరేంద్ర, పూజిత వివాహ కార్యక్రమం జరగగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తదుపరి కొత్తపేట గ్రామంలో గొర్ల కొండయ్య, రమణమ్మ కుమారుడు కొండయ్య వివాహం జరగగా ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, జనిగర్ల నాగరాజు పాల్గొన్నారు.

## ఉదయగిరి అటవి పేరంటాల మా బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు పూర్తి



**ఉదయగిరి, మే24, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని గన్నేపల్లిలో ఉన్న శ్రీ అడవి పేరం టాలమ్మ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆల య కమిటీ చైర్మన్ పూలు గుల్ల రవీందర్ తెలిపారు. వచ్చే నెల 8వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు బ్ర హ్మోత్సవాలు జరుగుతాయని అన్ని రోజులు నిత్య అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఆది వారం రోజు మిట్టపల్లి నుండి గొడుగులు ఊరేగింపు గడ్డం వారిపల్లి నుంచి సాగుబడి కొటాలపల్లి మొద లుకొని సోమవారం రోజు గడ్డంవారిపల్లి సర్వరాబాదు కొట్టాలపల్లి బీసీకాలనీ పదవ తేదీ మంగళవారం సర్వరాభాదు గడ్డంవారిపల్లె నుంచి పాలాయిల ఊరే గింపు మెట్టపల్లి గడ్డంవారిపల్లి జెట్టిపల్లి గ్రామాలలో బ్రహ్మోత్సవం జరుగుతుందన్నారు. 11వ తేదీ బుధవారం రాత్రి పసుపు కుంకుమ బండ్లు పొంగళ్ళు బాణసంచా పేల్చి కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. 12వ తేదీ గురువారం బండ్లు పొంగళ్ళ బండలాగుట పోటీలు విజేతలకు బహుమతులు అమ్మవారి చీరలు వేలంపాటతో ఉత్సవాలు ముగిస్తాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

# 1 నుండి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణి



**చేజర్ల మే 24 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 1 వ తేది నుండి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణి చేయడం జరుగుతుందని తహసిల్దారు బి.మురళీ తెలిపారు. శనివారం తహసిల్దారు కార్యాలయంలో డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం తహసిల్దారు మాట్లాడుతు జూన్ 1 నుండి 15 వరకు ప్రతీ డీలర్ షాపు వద్ద అందుబాటులో ఉండి సరుకులు కార్డుదారులకు పంపిణి చేయాలని కోరారు.గ్రామాలలో రైస్ కార్డు దారులు అందరికి ముందుగా సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. అదే విధంగా వికలాంగులు,65 సంవత్సరాలు పై బడిన మంచం పట్టిన వారికి డీలర్ ద్వారా సరుకులు డోర్ డెలివిరి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సివిల్ సప్లయ్ టిడి రవి, డీలర్లు పాల్గోన్నారు.

# ఎస్‌టిలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తాం



మనుబోలు మే 24 ప్రభాతవార్త మండలంలోని ఎల్‌ఎన్‌పురం గ్రామంలో ఎస్‌టి కాలనీ వాసులకు పీపుల్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆద్వర్యంలో శనవారం నాడు బట్టల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెడ్పి సిఇఒ విద్యా రమ పాల్గోన్నారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు గ్రామంలోని ఎస్‌టి కాలనీలో చాలా మంది పిల్లలకు ఆధార్ కార్డు లేవని ఆధార్ కావాలంటే జనన ధ్రువీకరణపత్రం ఉండాలని అవి ఒక్కడ కాలనీ వాసులకు లేవని గ్రహించారు. వెంటనే ఆధార్ రేషన్‌కార్డు పెన్షన్ మరియు గృహాలు లేని వారిని గుర్తించి వారి ద్వారా అర్జీలను స్వీకరించి రాబోవు రెండు మూడు నెలలో వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ జలాక్షికి సూచించారు. అనంతరం రాబోవు జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభమవుతాయని పిల్లలందర్ని బడిలో చేర్పించవలసిందిగా ఆమె ఈ సందర్బంగా తెలియజేశారు. స్ధానికంగా ఉన్న బడిలో చదివి అనంతరంపై తరగతులకు వెళ్లకుండా ఆగిపోతున్నారని అలాంటి వారిని గుర్తించి హాస్టల్‌లో చేర్పించవలసిందిగా కోరారు.వారికి అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ,నాద్వారా చేయవలసిన ఏర్పాట్లు చేస్తాను అని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ జలజాక్షి, గ్రామ సర్పంచ్ కరియవుల సునీల్ కృష్ణమనాయుడు, తదితరులు పాల్గోన్నారు.

## యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



సంగం మే 24 ప్రభాతవార్త పదోతరగతిలో 470 మార్కులు పైగా సాధించిన యాదవ్ విద్యార్థులకు జూన్ ఒకటో వ తేది ప్రతిభా పుంస్కారాలు అందజేయనున్నట్లు యాదవ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆర్థిక కార్యదర్శి పీలం సురేష్‌బాబు తెలిపారు. నెల్లూరులోని గొలగమూడి రోడ్డు కొండయపాళెం వద్ద ఉన్న యాదవ్ భవన్‌లో ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. మండలంలోని 470 మార్కులు పైగా సాధించిన యాదవ్ విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**కావలిరూరల్, మే24 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం రుద్రకోట పంచాయితి వెయస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు వాకాటి శ్రీనివాసులురెడ్డి కుమార్తె వివాహం ఇటీవల జరిగిన సందర్భంగా శని వారం వైయస్‌ఆర్ సిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీశాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డి రుద్రకోటలోని వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. వైయస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, చెన్ను ప్రసాద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కుందుర్తి రాజేష్ వైయస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 50వ డివిజన్లో కార్యకర్తని పరామర్శించాన చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు రూరల్, మే 24, ప్రభాతవార్త :** నెల్లూరు సిటీ సునీల్ ఆరోగ్య పరిస్థితిని చంద్రశేఖర్ రెడ్డి అడిగి తెలుసుకొని ఆయనకు ధైర్యం చెప్పి.. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ జయలక్ష్మి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయకృష్ణారెడ్డి, 4,11,52 డివిజన్‌ల ఇన్చార్జులు సందాని, మహేష్ యాదవ్, మహబూబ్ బాషా, వైసిపి నాయకులు సింగంశెట్టి అశోక్, సుమధర్, ప్రసన్న, లోకేష్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాములు గ్రామోత్సవం



**సీతారామపురం మే 24 ప్రభాతవార్త**సీతారామపురం మండలంలోని ఒగూరువాండ్ల పల్లి గ్రామంలో రాములవారి ఉత్సవాలుఘనంగా జరిగాయి. అందులో భాగంగా సీతారాముల ఉరేగింపు ,పారువేట, ఘనంగా నిర్వహించారు.ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.భక్తులకు స్వామి వారి తీర్ధ ప్రసాదాలు ఒగురువాండ్ల పల్లి ఉత్సవ కమీటి సభ్యులు అందజేశారు.

## కారు ఢీకొని చిన్నారి మృతి




సంగం మే 24 ప్రభాతవార్త సంగం మండలం కొరిమెర్ల వద్ద రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. 3 తరగతి చదువుతున్న ఆరేళ్ళ చిన్నారి ఆయేషాని కారు ఢీకొనడం జరిగింది. వెంటనే తల్లి దండ్రులు స్ధానిక పిహెచ్‌సికి తరలించగా పాప అప్పటికే మృతి చెందింది. పాప తలుపూరుపాడుకు చెందిన నాయబ్‌రసూల్,దిల్షాద్ కుమార్తె.బిడ్డ మృత దేహం వద్ద తల్లిదండ్రులు విలపిస్తున్న తరు ప్రతి ఒక్కరి కంట కన్నీరు పెట్టించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రేషన్ డీలర్ల సమావేశం



**బిట్రగుంట మే 24(ప్రభాతవార్త ):** బోగోలు మండల తహసీల్దార్ కార్యాలయం లో శనివారం మండల రేషన్ డీలర్లు, విఆర్ఓ లతో తహసీల్దార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ జూన్ ఒకటవ తేదిన ప్రభుత్వం సరికొత్త విధానంతో డీలర్ల ద్వారా రేషన్ సరుకులు వినియోగదారులకు అందించే విధానాన్ని పునరుద్దరణ చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో డీలర్లు వినియోగదారులకు అసౌకర్యం కలిగించకుండా సరుకులు సమయపాలనలో అందించాలని సూచించారు. కావలి సిఎస్ డిటి విజయమ్మ మాట్లాడుతూ డీలర్లకు జిల్లా అధికారులు అందజేసిన పలు సూచనలు వివరించారు.సమావేశం అనంతరం మండల రేషన్ డీలర్ల సంఘం నేతల ఆధ్వర్యంలో రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో రేషన్ పంపిణి కి ప్రభుత్వం ఉత్తరువులు జరిచేసినందుకు కృత్ఞ్జతగా తహసీల్దార్ సురేష్ కుమార్ ను, సివిల్ సప్లయస్ డిప్యూటీ తహసీల్దార్ విజయమ్మ ను శాలువాలతో సన్మానించారు. ఇంకా సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ భరత్ కుమార్, విఆర్ఓలు, డీలర్లు పాల్గొన్నారు.

## చిట్టా బంగారురెడ్డికి నివాళులర్పించిన ఎంపీ, ఎమ్మెల్యే



**ఉలవపాడు, మే24, ప్రభాతవార్త :** కరేడు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్టా బంగారురెడ్డి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మృతి చెందిన ఆయన కుటుంబాన్ని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పరామర్శించి బంగారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే 24 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే కార్యక్రమాన్ని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే జరిగే ప్రాంతం గురించి రెండు రోజుల ముందుగానే ఆయా ప్రాంతాల్లోని రైతులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. దీంతో ఆ గ్రామ రైతులు సర్వేకు హాజరై భూములకు సంబంధించి ఏ విధమైన సమస్యలు ఉన్నా ఇందులో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారి మల్లికార్జున, గ్రామ సర్వేయర్లు, రైతులు ఉన్నారు.

## క్రియాశీలక సభ్యులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలి



**కోవూరు, మే 24 ప్రభాతవార్త :** జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు సమన్వయం చేసుకుని ప్రజల్లోకి పార్టీని మరింత వేగవంతంగా తీసుకెళ్లేలా చొరవ తీసుకోవాలని జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ఐటీ విభాగం కోఆర్డినేటర్ , కోవూరు నియోజకవర్గ జనసేన సీనియర్ నేత నక్కల శివకృష్ణ తెలిపారు. కోవూరులోని జాతీయ రహదారిలో ఉన్న ఆర్కే గ్రాండ్ మినీ ఫంక్షన్ హాల్‌లో శనివారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రియాశీలక సభ్యులుగా చేరిన ప్రతి ఒక్కరూ పార్టీ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పార్టీని మరింత పటిష్టవంతంగా చేసేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కోవూరు ఐటీ విభాగం కోఆర్డినేటరన చెరుకూరు దిలీప్, జిల్లా ఐటీ విభాగం సభ్యులు మన్నేపల్లి చైతన్య కృష్ణ, జనసేన కొడవలూరు మండల అధ్యక్షుడు చక్కా సోలంబాబు, నేతలు జి. రవీంద్ర, ఎన్. వంశీకృష్ణ, బి. సునీల్, వై. మురళీ మనోహర్, కె. వెంకటేశ్వర్లు, ఎం. మణికంఠ, హజరత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా శివకృష్ణకు శాలువాతో సత్కరించి సన్మానం చేశారు.


## సాయి రక్ష చారిటబుల్ ట్రస్టు ద్వారా వితరణ



**– పాప కంటి ఆపరేషన్‌కు రూ. 52 వేలు అందజేత**

**కోవూరు, మే 24 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన మాసన అనే చిన్నారి కంటి క్యాన్సర్‌తో బాధ పడుతుంది. ఈ ఆపరేషన్‌కు లక్షలాది రూపాయలు ఖర్చు కావాల్సి వస్తుందని డాక్టర్లు తెలియజేయడంతో ఏం చేయాలో పాలుపోక తల్లిదండ్రులు ఆయోమయ స్థితిలో పడిపోయారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న సాయి రక్ష చారిటబుల్ సభ్యులు పెద్ద మనస్సు చాటుకుని తమవంతుగా వారికి రూ. 52 వేలను మాసన తల్లి వరలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ఈ చిన్నారి కంటి ఆపరేషన్‌కు లక్షలాది రూపాయలు వ్యయం అవుతుందని ఎవరైనా దాతలు మానవత్వంతో ముందుకు వచ్చి ఆ పాప కంటి ఆపరేషన్‌కు తమవంతుగా సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు లత, అనిల్, షేక్ నాయబ్, పరంధామయ్య, తదితరులు ఉన్నారు.

## నేడు ఐదు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత



**కోవూరు, మే 24 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఉన్న ఇనమడుగు సబ్‌స్టేషన్ పరిధిలో ఆర్‌డీఎస్ఎస్ పనుల్లో భాగంగా కొత్త బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నందు వలన ఆదివారం సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇనమడుగు సబ్‌స్టేషన్ పరిధిలోని ఇనమడుగు, చెర్లోపాలెం, విఘ్నేశ్వరపురం గ్రామాల్లో పై వేళల్లో విద్యుత్ సరఫరా ఉండదని, అత్యవసర విభాగానికి వారు ముందస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పై ప్రాంతాల్లోని వ్యవసాయ వినియోగదారులకు ఉదయం 4 గంటల నుంచి త్రీ ఫేస్ సరఫరా ఉంటుందన్నారు.

## పేకాట స్థావరంపై దాడులు



**వరికుంటపాడు, మే24, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామ చివారులో జరుగుతున్న పేకాట స్థావరంపై ఎస్ఐ రఘునాద్ తన సిబ్బందితో శనివారం దాడులుచేశారు. ఈదాడుల్లో 5మంది పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకొని వారివద్దనుంచి లక్షా 45వేల నగదును, 4సెల్‌ఫోన్‌లను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ రఘునాద్ తెలిపారు. ఈమేరకు కేసు నమోదుచేసినట్లు వివరించారు. మండలంలో ఎవరైన ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మెట్టు రామచంద్రప్రసాద్ సేవలు అజరామరం



**కోవూరు, మే 24 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న సత్యానంద ఆశ్రమంలో శనివారం ఆశ్రమ గౌరవ సలహాదారులుగా ఉన్న మెట్టు రామచంద్రప్రసాద్ ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు వారి సంస్మరణ సభను శనివారం ఆశ్రమ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థస్వామి మాట్లాడుతూ మెట్టు రామచంద్రప్రసాద్ ఎన్నో దశాబ్దాలుగా ఆశ్రమానికి గౌరవ సలహాదారులుగా ఉంటూ ఆశ్రమ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. అటువంటి వ్యక్తి హఠాన్మరణం ఆశ్రమానికి కూఆ తీరని లోటేనన్నారు. ఆశ్రమ ఉపాధ్యక్షుడు ఆస్థాన పండితులు చీమకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మెట్టు రామచంద్ర ప్రసాద్ 2007 సంవత్సరంలో పద్య కళాపరిషత్‌ను ఏర్పాటు చేసి రామాయణం, మహా భారతం, భాగవతం తదితర వాటిపై ఉపన్యాసాలు ఏర్పాటు చేసి కవి పండితులను ఘనంగా సత్కరించేవారన్నారు. ఆశ్రమ పండితులు, అవధాని కోట రాజశేఖర్ మాట్లాడుతూ మెట్టు రామచంద్రప్రసాద్ కవిత్వంతో పాటు గొప్ప వ్యక్తిత్వం కలిగినవారన్నారు. వీఆర్ కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా పనిచేసిన ఆయన శివగామిని అనే పద్య కావ్యాన్ని సుమారు 60 ఏళ్ల క్రితమే 30 రోజుల్లోనే రచించి కవి పండితుల మన్ననలను పొందారన్నారు. అటువంటి వ్యక్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్య నెల్లూరు ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడు నలుబోలు బలరామనాయుడు మాట్లాడుతూ మెట్టు రామచంద్రప్రసాద్ ఉత్తమ గురువుగా, ఉత్తమ కవిగా, ఉత్తమ పౌరుడుగా ఉంటూ గొప్ప వ్యాపార వేత్తగా కూడా ఎంతో కీర్తిని గడించారన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, రామచంద్రప్రసాద్ శిష్యులు, కుటుంబ సభ్యులు ఈ సంస్మరణ సభో పాల్గొన్నారు. అనంతరం అందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మే 24 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాతకా లమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో అభిషేక పూజ లను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనం తరం పల్లకి సేవ కార్యక్రమాన్ని అత్యంత వైభవ ంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి దంపతులు, భక్తులు ఉన్నారు.

## బడిఈడు పిల్లలను బడికి పంపించాలి



**కావలిరూరల్, మే24 ప్రభాతవార్త :** బడిఈడు పిల్లలను వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా బడికి పంపించి ఉన్నత చదువులను చవివించాలని లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయవాది ఇసకల సాయిప్రసాద్, లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాల కొండారెడ్డి తెలియచేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు కావలి సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి సూచనల మేరకు శనివారం కావలి ముసునూరులోని గిరిజనకాలనీలో వీధిబాలల పరిరక్షణ అనే కార్య క్రమంపై న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు, వాటి పరిణామాలు, నిరక్షరాస్యత, వెట్టిచాకిరి నిర్మూలనచట్టం, బాలకార్మిక నిర్మూలనచట్టం, కార్మికులకు ఉన్నచట్టాలు, మొదలైన చట్టాలపై సాయిప్రసాద్, మాల కొండారెడ్డిలు బడిపిల్లలకు, వీధిపిల్లలకు, గిరిజనులకు అవగాహన కల్పించి మాట్లాడారు. వేసవి కారణంగా పిల్లలు బయట ఎక్కువగా తిరగరాదని, నీటికుంటల దగ్గరకు పోకూడదని, ఎక్కువగా మంచినీరు త్రాగాలని తెలియచేశారు.

## నిరాడంబర జీవితాన్ని కొనసాగించిన సుజనమ్మ

### కావలి రెడ్‌క్రాస్ సంతాపసభలో వక్తలు



**కావలి, మే24 ప్రభాతవార్త :** కావలి రెడ్‌క్రాస్ భవన నిర్మాణదాత, ప్రముఖ వైద్యులు డాక్టర్ లక్ష్మినరసారెడ్డి సతీమణి చిల్లకూరు సుజనమ్మ మృతి ఎంతో బాధాక రమని కావలి రెడ్‌క్రాస్ బాధ్యులు తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ భవనంలో శనివారం సుజనమ్మ మృతిపట్ల సంతాపసభను నిర్వహించారు. ఈ సభలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రెడ్‌క్రాస్ బాధ్యులు మాట్లాడారు. డాక్టర్ లక్ష్మినరసారెడ్డి సతీమణి సుజనమ్మ (85), చెన్నైలో మృతిచెందారన్నారు. ఈ వార్త డాక్టర్ లక్ష్మినరసారెడ్డి అభిమానులు, రోటరీ, రెడ్‌క్రాస్, ఐఎంఎ సభ్యులను విషాదంలో ముంచెత్తిందన్నారు. కావలిలోని డాక్టర్ లక్ష్మినరసారెడ్డి ఇంటికి వెళితే సుజనమ్మ చక్కని ఆతిథ్యమిచ్చేవారన్నారు. ఆమె జమీందారి కుటుంబంలో జన్మించినా నిరాడంబరంగా జీవితాన్ని కొనసాగించారన్నారు. రెడ్‌క్రాస్, రోటరీక్లబ్ కార్యక్రమాల నిర్వహణకు విరివిగా విరాళాలిచ్చేవారన్నారు. కోవిడ్ విపత్తు సమయంలో వ్యాక్సిన్ వేసుకోవడానికి ముందుకు వచ్చిన డాక్టర్ లక్ష్మినరసారెడ్డి, సుజనమ్మ దంపతులు దేశంలోనే వ్యాక్సిన్ వేసుకున్న వృద్ధ దంపతులుగా గుర్తింపు పొందారన్నారు. ఆనాడు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు వారింటికి వెళ్లి అభినందనలు తెలిపారని గుర్తుచేశారు. ఆమె చెన్నై వెళ్లి కుటుంబసభ్యులమధ్య సునాయాస మరణం పొందారన్నారు. ఉచిత నేత్రవైద్య శిబిరాలకు ఆమె ఎంతగానో సహకరించారన్నారు. పేదలపట్ల ఎంతో ఔదార్యంతో వ్యవహరించేవారన్నారు. సుజనమ్మ సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాకారపు రవిప్రకాష్, రోటరీక్లబ్ సభ్యులు నల్లూరు రవికుమార్, డాక్టర్ పామూరు శ్రీధర్, డాక్టర్ రమ్య, యూత్‌రెడ్‌క్రాస్ కన్వీనర్ ఎవి హనుమకుమార్, రెడ్‌క్రాస్ వైస్‌ఛైర్మన్ కె.హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్నకుమార్, జమున, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రికవరీలు వేగవంతం చేయండి



**ఉదయగిరి, మే24, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో శనివారం పొదుపు సంఘాల ద్వారా రావాల్సి న రుణాల రికవరీలు వేగవంతం చేయాలని ఉదయగిరి ఏపీఎం మహ మ్మద్ ఖాజా రహమతుల్లా సూచించారు. శనివారం ఉదయగిరి స్థానిక శ్రీ శక్తి భవనం నందు సీసీలు వీఓఏలు వెలుగు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. పొదుపు సంఘాల బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించేలా సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు అనిల్, శ్రీనివాసులు,

## రేషన్ డీలర్లతో సమావేశం స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, మే 24, ప్రభాతవార్త:** మండలంలో పేద ప్రజలకు అందించాల్సి న రేషన్ సరుకులు తప్పనిసరిగా వారికి అందించాలని శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లకు అవగాహన కార్యక్రమం తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ పంపిణీ సంబంధించి ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి రేషన్ డీలర్ జాగ్రత్తగా ప్రజలకు రేషన్ పంపిణీ అందచేయాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సారంగిపాణి, సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ బాబు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ రెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీ దగ్గర రూ.100 వసూలు



**ఉదయగిరి, మే24, ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల దగ్గర ఒక్కొక్కరి దగ్గర రూ.100లు వసూలు చేస్తున్నారంటూ కూలీలు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని జి.అయ్యవారిపల్లి పంచాయతీ దేకురుపల్లి గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శనివారం ఉదయం కూలీలకు తలా రూ.100లు తెచ్చి ఇవ్వాల్సి ందిగా ఆదేశాలు జారీ చేశారు. ఇదే విధానం మండలంలోని అనేక పంచాయతీలలో కొనసాగుతూ ఉండడంతో గ్రామాలలో అలజడి చెల్లరేగింది. కూలీల దగ్గర 100 చొప్పున వసూలు చేసి జమైన మొత్తాన్ని అధికారులకు ఇచ్చే విధంగా నిర్ణయించారని మామూలు తీసుకున్న అధికారులు కూలీ వేతనాన్ని ఎక్కువగా ఇచ్చేందుకు సుముఖత చూపుతున్నారని వార్తలు వస్తున్నాయి. అంతే కాకుండా పని చేయని వారు చేసే వారికి ఒకే రకమైన వేతనాన్ని అందించేందుకుగాను ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ చర్యలకు పాల్పడుతున్నట్లు గ్రామాల్లో ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఉదంతంపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అనుమతులు లేకుండా బొగ్గుబట్టిల నిర్వహణ

**– మామూళ్ల మత్తులో అటవీ అధికారులు**



**ఉదయగిరి, మే24, ప్రభాతవార్త :** ఉదయగిరి అటవీ రేంజ్ పరిధిలో బొగ్గులబట్టీలు అనుమతులు లేకుండా నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ పర్యావరణానికి హానీ కలిగిస్తూ కోట్లు గడిస్తున్నప్పటికి నిరోధించాల్సి న అటవీశాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు. అనుమతులు ఒక చోట ఉంటే ఒక అనుమతి మీద మూడు నుంచి నాలుగు బొగ్గు బట్టీలు నిర్వహించడం ఇక్కడ సర్వసాధారణం అయిపోయింది. ప్రస్తుతానికి బర్నింగ్ లైసెన్సుల రెన్యువల్ టైం వచ్చినప్పటికి రెన్యువల్ కాకుండానే బట్టీలు మాత్రం యధేచ్ఛగా నిర్వహణ జరుగుతున్నాయి. కంపకర్ర మాత్రమే తీసుకువచ్చి బొగ్గు కాల్చాల్సి న నిబంధన ఉన్నప్పటికి నిబంధనలు పట్టించుకోకుండా రకరకాల జాతుల చెట్లను నరికి కర్రను బట్టి దగ్గరకు తరలించి బొగ్గుగా మార్చేస్తున్నారు. ఈ రకమైన చర్య వల్ల పర్యావరణానికి పూర్తి స్థాయి హానీ కలుగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ధనాన్ని వేతనాల రూపంలో తీసుకుంటూ ప్రభుత్వం ఇచ్చే టీఏ లు డీఏలు, హెచ్‌ఆర్‌ఏలు దిగమింగుతూ ఉద్యోగం చేయాల్సి న దగ్గర నివాసం ఉండకుండా ఎక్కడో నివాసం ఉంటూ మొక్కుబడిగా ఇక్కడ ఉద్యోగాలు నిర్వహిస్తూ అడవిని గాలికి వదిలేశారంటూ ఆరోపణలు వస్తున్నాయి. ఉదయగిరి మండలం జి.అయ్యవారిపల్లి సమీపంలో ప్రభుత్వ భూమిలో ఉన్న బొగ్గుల బట్టికి ఎలాంటి అనుమతులు లేవు. అదే విధంగా దుత్తలూరు మండలం నందిపాడు, లక్ష్మీపురం కమ్మవారిపాలెం, వరికుంటపాడు మండలం జడదేవి, ఇరువూరు, మర్రిపాడు, మండలం చిలకపాడుతో పాటు అనేక గ్రామాలలో కూడా బొగ్గు బట్టిలు అనధికారికంగా ఉన్నాయి. వీటిపై ఇప్పటి వరకు ఏ అధికారి కూబా బొగ్గు ఆకస్మికత తనిఖీ చేయడం వారి మీద కేసులు పెట్టడం ఇంత వరకు ఉదయగిరి రేంజ్ పరిధిలో జరగలేదని దీనికి కారణం బినామీలుగా అవతారం ఎత్తి బొగ్గుబట్టిలను అధికారులు నిర్వహిస్తున్నారని ఆ శాఖలో ఆరోపణలు వస్తున్నాయి. అటవీశాఖకు చెందిన ఒక బడా ఉద్యోగి చట్టమైన అడవికి నిప్పు పెట్టించి వారం రోజుల తర్వాత కాలిపోయిన బొగ్గు కర్రలను రోడ్డుపైకి దించుతున్నట్లు కూడా పరిసర గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. బొగ్గుబట్టిల్లో సైతం చిన్న పిల్లలచే పనులు చేయిస్తూ బాలకార్మికుల హక్కులను సైతం కాలరాస్తున్నారు అని దీనిపై జిల్లా ఉన్నత అధికారులు తప్పనిసరిగా దృష్టి సారించి ఈ అన్యాయాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉదయగిరి ఇన్‌చార్జి ఏపీఎంగా కృష్ణారావు బాధ్యతలు స్వీకరణ


**ఉదయగిరి, మే24, ప్రభాతవార్త :** ఉదయగిరి వెలుగు ఏపీఎం మహమ్మద్ రహమతుల్లా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కావలి ఏపీఎం పి.కృష్ణారావు ఉదయగిరి ఇన్‌ఛార్జి ఏపీఎంగా శనివారం బాధ్యతలు చేపట్టారు. బదిలీపై వెళ్తున్న ఏపీఎంకు సిబ్బంది వీడ్కోలు పలికారు. అనంతరం కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## తలుపులు పగలగొట్టి దొంగతనం



**అల్లూరు, మే 24, ప్రభాతవార్త:** అల్లూరు తూర్పు వీధిలోని నల్లగట్ల వారి వీధిలో శనివారం నాడు తలుపులు పగలగొట్టి దొంగతనం చేసిన సంఘ టన చోటుచేసుకుంది బాధితుడు నాంచా రయ్య బుధవారం రాత్రి బంధువుల ఇంట్లో పెళ్లి నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి శని వారం మధ్యాహ్నం ఇంటికి వచ్చినప్పుడు చూడగా తలుపులు పగలగొట్టి ఉన్నాయని బీరువా పగలగొట్టి బీరువాలోని 700 గ్రాముల వెండి సామాను. బంగారు పట్టీలు దొంగలు అపహరించారని వెంటనే అల్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి అల్లూరు ఎస్సై కిషోర్ బాబు చేరుకొని పరిశీలించారు అనంతరం నెల్లూరు నుంచి క్లూస్ టీం ను పిలిపించి దొంగలు బీరువాలు పగలగొట్టిన దగ్గర వేలు ముద్రలు సేకరించారు త్వరితగతిన దొంగల్ని పట్టుకుంటామని అల్లూరు ఎస్సై తెలిపారు

## ముగిసిన క్రైస్తవ ఉజ్జీవ మహాసభలు



**కలిగిరి, మే24, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కలిగిరిలోని వెంకనపాలెం లో గత గురువారంనుండి జరుగుతున్న ఉజ్జీవ మహాసభలు శనివారంతో ముగాశాయి. వెంకనపాలెం సెంటినరీతెలుగు బాపిష్ట్‌చర్చిలో గురువారం నుండి ఈ సబలు జరుగుతున్నాయి. ఈ ముగింపుసభను ఉద్దేసించి పాస్టర్‌జయప్రసాద్ సంద్యా రాణి, కమిటీసబుయలు రొడ్డానాగేష్ మాట్లాడుతూ ఈఉజ్జీవసభలకు ఎంతో ప్రాముకృత ఉందన్నారు. దేవుని కృపతో ఈసభలనుదిగ్విజయంగా పూర్తి చేయగలిగామన్నారు. ఈసభలను 500నుండి వెయ్యిమందివరకూ హాజరైనారన్నారు. ఈ మూడ ురోజుల పాటుదేవుని వాక్యం అందించడం జరిగిదన్నారు. గ్రామాలనుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని క్రీస్తు సందేశాని విన్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణబెంచిమెన్ ,స్వర్ణా విజన్య, రొడ్డామహేష్, దువ్వూ రిసల్మాన్, నగిలి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు, పడమర గుడ్లదొన గ్రామాల్లో ఉపాదిహామీ గ్రామ సభలు



**కలిగిరి, మే24, ప్రభాతవార్త;** జాతీయ ఉపాది హామీ పథకంలో ప్రభుత్వంరైతులకోసం ఏర్పాటు చేస్తున్న పథకాలపై శనివారం మండలంలోని తూర్పుగుడ్లదొన, పడమర గుడ్లదొన పం చాయి తీలలో అధికారులు గ్రామ సభలు నిర్వహి ంచా రు. ఈ సందర్భంగా ఉపాదిహామీ పథకం ద్వారా రైతులకు పండ్లతోటల పెంపకం, గడ్డిపెంపకం,పూలతోటలపెంపకం, పాదులమ్మిడ గట్లు ఏర్పా టుకొసం తదితర విషయాలపై గ్రామ సభల్లో రైతులకు తెలియ జేశారు. అదేవిదంగా పై స్కీములు పొందా లంటే రైతులు 5ఎకరాల లోపలవారై ఉండాలని పై భూములకు సంభందించి చిన్న సన్నకారు రైతుసర్టిపికేట్ తో దరకాస్తులు చేసుకోవాలని వివరించారు. అదేవిదంగా ఉపాదిపనులకోసం కూలీలుతోకూడా ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఉపాదిహామీశిబ్బంది,సచివాలయ శిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీలో రోగి రిపోర్టులు చూపించకపోతే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్



**నెల్లూరు, మే24, ప్రభాతవార్త** ఆరోగ్యశ్రీ పథకంలో ఆపరేషన్ చేయించుకున్న రోగులకు, వారి వైద్య రిపోర్టులను చూసే హక్కు ఉందని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ తెలిపారు. కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు ఈ హక్కును విస్మరించి రోగుల చేతికి వారి రికార్డులు ఇవ్వడం లేదని, కనీసం చూసేదానికి కూడా నిరాకరిస్తున్నారని ఆరోపించారు. అలాంటి ఆసుపత్రులపై ప్రభుత్వం కఠినంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వైద్య సేవలలో పారదర్శకత అవసరం, రోగి తన ఆరోగ్య వివరాలను తెలుసుకునే హక్కును నిరాకరించడం అనేది ప్రాథమిక మానవ హక్కుల ఉల్లంఘన అని పేర్కొన్నారు. అసలు ఆరోగ్యశ్రీ వంటి ప్రజా పథకాల ఉద్దేశం, సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందించడ మేనని, దీన్ని ఆసుపత్రులు లాభాపేక్షతో అనుసరించడం మానవతా విలువలకు విరుద్ధమని ప్రవీణ్ కుమార్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఆసుపత్రుల్లో ఇలాంటి అక్రమాలు జరగకుండా ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## షాపు పరిసర ప్రాంతాలు చక్కగా తీర్చిదిద్దాలి



**కోవూరు, మే 24 ప్రభాతవార్త** : జూన్ నెల 1వ తేది నుంచి చౌక డిపోల ద్వారా నిత్యావసర సరుకులు కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి చౌక డిపో పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేలా డీలర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరు పట్టణంలోని రేషన్ షాపులను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రేషన్ షాపు బోర్డు ఏర్పాటు చేయడమే కాకుండా నోటీసు బోర్డులో షాపులోని స్టాక్ వివరాలు కార్డుదారులకు అందజేసే బియ్యం, చక్కెర , తదితర వాటి ధరలను తప్పక ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధులకు ఇంటి దగ్గరే రేషన్ పంపిణీ చేసేలా డీలర్లు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన డీలర్లకు పలు సూచనలు చేశారు.

## ప్రతి శనివారం అందుబాటులో లీగల్ సెల్ సేవలు



**కోవూరు, మే 24 ప్రభాతవార్త** : కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న వైసీపీ మండల కార్యాలయంలో ప్రతి శనివారం లీగల్ సెల్‌కు సంబంధించిన న్యాయవాదులు అందుబాటులో ఉంటారని, పార్టీకి సంబంధించిన కోవూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలకు న్యాయపరమైన సలహాలు సూచనలు కావాలంటే వారి దగ్గర పరిష్కరించుకోవచ్చని మండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం ఈ 11 నెలల్లో సాధించింది ఏమీ లేదన్నారు. కేవలం వైసీపీ నాయకుల మీద కేసులు పెట్టడమే పరమావధిగా పెట్టుకున్నారే తప్ప ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిన పాపాన పోలేదన్నారు. గత వైసీపీ పాలనలో రైతుల దగ్గర నుంచి చిన్నారులకు, మహిళలకు ప్రభుత్వ పథకాలు నేరుగా వారి వారి ఖాతాల్లో పడేవన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు అయినా తల్లికి వందనం లేదు.. రైతు భరోసా లేదు.. మహిళలకు ఫ్రీ బస్సు లేదు.. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లేదు. ఆడబిడ్డలకు 18 వేలు ఎటు పోయిందని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. ఈ 11 నెలల్లోనే ప్రజలకు ఈ ప్రభుత్వం మీద ఉన్న ఆశలు ఆడియాశలు అయ్యాయన్నారు. రానున్న రోజుల్లో మరలా వైసీపీ ప్రభుత్వం రావడం ఖాయమని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.ఈ 11 నెలల్లోనే ప్రజలకు ఈ ప్రభుత్వం మీద ఉన్న ఆశలు ఆడియాశలు అయ్యాయన్నారు. రానున్న రోజుల్లో మరలా వైసీపీ ప్రభుత్వం రావడం ఖాయమని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు..లీగల్ సెల్ నేతలు మాట్లాడుతూ కేవలం కల్లబొల్లి మాటలు చెప్పి అలవిగాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందే తప్ప ఈ కూటమి ప్రభుత్వం సాధించింది ఏమీ లేదన్నారు.తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచము అని చెప్పిన ఈ కూటమి ప్రభుత్వం ఇప్పుడు పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచడం వలన పేద మధ్య తరగతుల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఈ ప్రభుత్వంలో జరుగుతున్న మోసాలను ఒక కంట గమనిస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని పేర్కొన్నారు. దళితులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెప్పే ప్రమాదం ఉందన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు , పట్టణ కన్వీనర్ నరసింహులురెడ్డి, లీగల్ సెల్ న్యాయవాదులు సిహెచ్ శ్రీనివాసులురెడ్డి, బి. వెంకరెడ్డి, బాలకృష్ణ, మల్లికార్జున, నేతలు శ్రీధర్‌రెడ్డి, నందగోపాల్‌రెడ్డి, ఉన్నారు.

## నిరంతరాయంగా జనసేన జనవాణి కార్యక్రమం



**నెల్లూరు,మే24 ప్రభాతవార్త-విద్య** ప్రజా సమస్యల సాధన కోసం తమ పార్టీ అధినేత ,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించిన జనవాణి కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటుందని ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో జనవాణి నిర్వహించి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో క్రమం తప్పకుండా ఈ జనవాణిని నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల నుండి వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడం జరిగిందన్నారు.అలాగే ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇన్‌ఛార్జ్ జమీర్,రాష్ట్ర నాయకులు ఏటూరి రవికుమార్,పవన్ యాదవ్, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే






**ఉలవపాడు, మే 24, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వంలో ముందుంది మంచి కాలమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఉలవపాడు మండలంలోని కరేడులో వీపీఆర్ ట్రస్టు ద్వారా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి స్థానిక మహిళలకు స్వయంగా బిందెలతో నీటిని అందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గంలో పది వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. టీడీపీ నాయకులు ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కరేడు గ్రామ పార్టీ అధ్యక్షులు కన్నా ప్రసాద్, శ్రీనివాసులు, చెంచురామిరెడ్డి, మెట్ట శ్రీనివాసరెడ్డి, రాంబాబు, బాల మురళి, జెట్టి సుబ్బరామిరెడ్డి, కత్తి శ్రీహరి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు, మహిళలు పాల్గొన్నారు.



## అన్ని శాఖలు సమన్వయంతో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

### - జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నార్కోటిక్స్ సమన్వయ సమావేశం




**నెల్లూరు క్రైమ్, మే 24, ప్రభాతవార్త:** జిల్లా స్థాయి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ సహా ఇతర శాఖల అధికారులు, కోస్ట్ గార్డు సిబ్బంది వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగించాలని సూచించారు. ఎస్పి జి కృష్ణ కాంత్ మాట్లాడుతూ 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు మత్తుపదార్థాలు, గంజాయి రవణా, కలిగి ఉన్నా, అమ్మినా, సేవించినా ఫిర్యాదు చేయవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. వేసవి సెలవులలో తల్లిదండ్రులు వారి పిల్లల నడివడిక, ప్రవర్తనపై పరిశీలిస్తూ ఉండాలని కోరారు. గంజాయి సంబంధిత కేసుల్లో ముద్దాయిలు ప్రవర్తనలో మార్పురాకుంటే వారిపై పీ.డీ చట్టం కింద కేసులు నమోదుకు ఆదేశాలు జారీ చేశారు. మత్తు పదార్థాలకు బానిసలైన వ్యక్తులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి జీవితాలు బాగుచేయాలన్నారు. వేసవి సెలవుల అనంతరం, మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల దుష్పరిణామాలను వివరిస్తూ, స్కూల్స్, కళాశాలలలో ఈగల్ క్లబ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ప్రజలలో స్వచ్ఛంద మార్పును తీసుకురావాలని, మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు జిల్లాలోని ఆర్‌టిసి, రైల్వే రవాణా మొదలగు వ్యవస్థల సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఏ.ఎస్.పి(అడ్మిన్) సిహెచ్ సౌజన్య మత్తు పదార్థాలు, గంజాయి విక్రయాలు, అక్రమ రవాణా అరికట్టేందుకు చేపడుతున్న ప్రణాళికలను పిపిటి ద్వారా వివరించారు. అనంతరం విదివిలిది కమిటీ స్టేక్ హోల్డర్స్ మాట్లాడుతూ వారివారి సలహాలు, సూచనలు తెలిపారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ, డీఈవో, టెర్రిటోరియల్ ఫారెస్ట్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ జెడి, జాయింట్ కమీషనర్ కమర్షియల్ ట్యాక్స్, ఇండియన్ కోస్ట్ గార్డ్ కమాండెంట్, , కెపి పోర్ట్ సిఈఓ, ఇంటలిజెన్స్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## షఫి హత్యకేసును చేదించిన పోలీసులు



**రాపూరు మే 24 ప్రభాతవార్త** మండలకేంద్రమైన రాపూరులోని రాపూరుకు చెందిన కూల్‌డ్రింక్‌షాపు యజమాని షేక్.షఫి ( 50) హత్యకేసును రాపూరు పోలీసులు చేదించారు. హత్యకు సంబందించిన విషయాలను నిందితులను శనివారం ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్, పత్రికా సమావేశంలో వెల్లడించారు. రాపూరుకి చెందిన చంద్రపల్లి మస్తాన్ మృతి కుమార్తెను ప్రేమించాడు.అయితే షఫి తనకుమార్తెకు బంధువులతో ఈ నెల నిశ్చితార్థం నిర్ణయించారు. ఇది తెలుసుకున్న మస్తాన్ తను ప్రేమించిన ప్రియురాలు వేరో వారిని వివాహం చేసుకొని వెళ్ళిపోతే తనకు దక్కదన్న అక్కసుతో షఫిని హత్య చేసేందుకు తనకు స్నేహితుడైన దాసరి క్రాంతితో హత్యకు పథకం రూపొందించాడు. క్రాంతి తన స్నేహితుడైన సుదర్శన్,సన్ని, ఎం.రాజ శేఖర్, తలారి సాయి ప్రసాద్, మాలపాటి వెంకటసాయి, అలపాకురా తరుణ్,లతో కలసి హత్యకు పథకం రూపొందించాడు. దీంతో వారందరు కలసి ఈనెల 16 వ తేది నెల్లూరు నుండి నకిలి నెంబర్ ప్లేటు కలిగిన ఒక కారును తీసుకొని రాపూరు వచ్చారు. మృతుడు షఫి తన దుకాణం మూసి వేసి రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి వెళుతుండగా కారులో షఫిని దాటుకొని వెళ్లిన ముద్దాయిలు యుటర్న్ తీసుకొని తిరిగి షఫి వద్దకు చేరుకొని ముందు సీట్లో వున్నవారు షఫితో మాట్లాడుతుండగా వెనుక సీట్లో ఉన్న వారు వెనుక డోరు తీసి షఫిని ఒక్కసారిగా లోపలికి నెట్టి వేశారు.అనంతరం షఫిని శానాయపాలెం వద్ద ఉన్న తాతిపల్లి రోడ్డు పక్కన నిర్మానుష్యమైన ప్రదేశంలో టెంకాయలు కొట్టే కత్తితో మెడకోసి వేసి పొదలలో పడ వేసి వెళ్ళిపోయారు. ఈమేరకు కేసు నమోదు చేసిన పోలీసులు జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్ ఆదేశాల మేరకు డిఎస్‌పి వేణుగోపాల్ పర్యవేక్షణలో ఆత్మకూరు డివిజన్ పరిధిలోని సిఐలు వేమారెడ్డి,గంగాదర్,రాపూరు సిఐ సత్యనారాయణ బృందాలుగా ఏర్పడి కేసును చేదించి నిందితుల్ని అరెస్టు చేశారు.హత్యకేసును వెంటనే చేదించిన రాపూరు సిఐ సత్యనారాయణ కండలేరు రాపూరు సైదాపురం ఎస్‌ఐలు వెంకట రాజేష్, రామకృష్ణ, క్రాంతికుమార్‌లను ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు.ఫోటో

## పేద ప్రజలకు సురక్షిత త్రాగునీరు విపిఆర్ ఫౌండేషన్ లక్ష్యం : ఎంపీవేమిరెడ్డి



**కొడవలూరు, విడవలూరు, మే 24, ప్రభాతవార్త** : కోవూరు నియోజకవర్గంలో ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పొంది సంతోషంగా ఉండాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు, విడ వలూరు మండలాల్లో మినీ వాటర్ ప్లాంట్ లు విపిఆర్ ఫౌండేషన్ ద్వా రా ప్రారంభం చేశారు. వేమిరెడ్డి దంపతులను మండలాల నాయకులు ఘన సన్మానం చేసి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటాం, పెన్షన్ లేని ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పెన్షన్లు ఇప్పించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. అనంతరం మినీ వాటర్ ప్లాంట్‌లు ప్రారంభించారు. కోవూరు మాజీ మార్కెటింగ్ చైర్మన్ పూండ్ల అచ్యు తరెడ్డి, కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణరెడ్డి, జీవన్ శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఏటూరు శ్రీహరి రెడ్డి, డిసి చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, బిజెపి మండల నాయకులు నాగేంద్ర, కొమ్ము శ్రీధర్ నాయుడు, దంపూరు సర్పంచ్ సురేందర్ రెడ్డి,బెల్లంకొండశ్రీధర్, మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు



**దగదర్తి, మే24, ప్రభాతవార్త** మండలంలోని కామినేనివారిపాలెం అటవీ ప్రాంతాల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై జం పాని కుమార్ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావ రంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.20,310లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాబుతూ కోడిపందాలు, పేకాట కార్యక్రమాలు ఏమైనా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో మెడికవర్‌లో వ్యక్తి మృతి

### ఆసుపత్రి ఎదుట మృతుని బంధువుల ఆందోళన



**నెల్లూరు క్రైమ్ మే 24 ప్రభాతవార్త** : నెల్లూరు రూరల్ పోలీస్ స్టేష న్ పరిధిలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా వ్యక్తి మృతిచెందాడంటూ అతని బంధువులు ఆందోళనకు దిగారు .సేకరించిన సమాచారంమేరకు. తోటపల్లి గూడూరు మండలం వరి గొండకు చెందిన జానా వెంకటేశ్వర్లు (58) అనే వ్యక్తి హృద్రోగ సమ స్యకు గురికావడంతో బంధువులు నగర శివా రులోని మెడికవర్ ఆసు పత్రిలో చేర్పించారు. అతనికి స్టంట్‌లు అమర్చాలంటూ వైద్యులు సూ చించడంతో అందుకు సంబంధించిన రుసుము చెల్లించారు. అయితే వెంకటేశ్వర్లు మృతిచెందిన



విషయం తమకు సకాలంలో చెప్పక పోవడంతో మృతుని బంధువులు ఆసుపత్రి సిబ్బందిపై వైద్యులపై ఘర్షణకు దిగారు. వైద్యుల నిర్లక్ష్యం, అత్యాశ కారణంగానే వెంకటేశ్వర్లు మృతి చెం దాడని అతని బంధువులు ఆరోపించా రు. ఈ సంఘటనపై సమాచారం అం దుకున్న నెల్లూరు రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి




చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.అయితేఈ సంఘటనపై ఆటు మృతిని సంబంధికులు, ఇటు వైద్యశాల యా జమాన్యం ఎటువంటి ఫిర్యాదు చేయకపోవడం గమనార్హం.

## పోలీసు కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత : జిల్లా యస్.పి. జి.కృష్ణకాంత్



**నెల్లూరు క్రైమ్, మే 24, ప్రభాతవార్త** : జిల్లాలోని పోలీసు కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ హామీనిచ్చారు. పోలీసు పిల్లలకు కార్పోరేట్ కళాశాలలలో ఉచిత, రాయితీ అడ్మిషన్స్ కొరకు కళాశాలల యాజమాన్యాలతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. పదో తరగతిలో ఉత్తీర్ణులైన మొత్తం పోలీసు పిల్లల కొరకు 11 కార్పోరేట్ కళాశాలలలో ఉచిత మరియు రాయితీ అడ్మిషన్స్ పై చర్చించారు. మంచి మార్కులు పొందిన పోలీసు పిల్లలు, తల్లిదండ్రులను అభినందించి, అందరికీ పారదర్శకంగా సీట్లు కేటాయించేలా ఆదేశాలు జారీ చేశారు. పోలీసు పిల్లలకు వీలైంత వరకు ఉచిత అడ్మిషన్స్ అందించాలని కోరారు. తదుపరి కళాశాల యాజమాన్యాలతో మాట్లాడుతూ పిల్లలకు పోలీసు ,లెక్చరర్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఈవ్ టీజింగ్ వంటివి నిర్మూలించాలని, అన్ని కళాశాలలలో స్థానిక అధికారులు, టోల్ ఫ్రీ నంబర్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కళాశాలలలో వారి పరిస్థితులను కనుగొని, వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య, ఎస్‌బి సిఐ 1 వెంకటేశ్వరరావు, వెల్ఫేర్ ఆర్‌ఐ రాజారావు, జిల్లా పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ మద్దిపాటి ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## హోరాహోరీగా జరిగిన దేవ్ మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్



**కావలిరూరల్, మే24 ప్రభాతవార్త** కావలి ఫుట్‌బాల్ అసో సియేషన్ (కెఎఫ్‌సి) ఆధ్వర్యంలో శనివారం దేవ్ మెమోరియల్ (దేవరాజ్) ఫుట్‌బాల్ టోర్నమెంట్ జవహర్‌భారతి డిగ్రీకళాశాలలోని డిఆర్ క్రీడాప్రాంగణంలో రెండు జిల్లాల మధ్య హోరాహోరీగా జరి గింది. రెండురోజుల ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఫైనల్స్‌కు రెండు బిట్రగుంట జట్లు చేరుకోవడం జరిగింది. బిట్రగుంట 'ఎ' జట్టు విన్నర్స్‌గా, బిట్రగుంట 'బి' జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. సెమీఫైనల్స్‌లో నెల్లూరు, ఒంగోలు జట్లను బిట్రగుంట జట్లు ఓడించి ఫైనల్స్‌కు చేరు కోగా ఒంగోలు, కావలి మధ్య జరిగిన లూజింగ్ సెమీఫైనల్స్‌లో కావలికి మూడవ, ఒంగోలుకు నాల్గవ స్థానా లు దక్కాయి. ఈ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా జవహర్‌భారతి డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరక్టర్ డాక్టర్ ప్రసాదరెడ్డి, 18వ వార్డు టిడిపి ఇన్‌చార్జి శానం హరి, ఆల్ ఇండియా వుమెన్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్‌ఎ నవీద్ పాల్గొని క్రీడాకారులను అభినందించి ట్రోఫీలు, మెడల్స్, నగదు బహుమతులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జవహర్‌భారతి డిగ్రీ కళాశల ఫుట్‌బాల్ క్రీడాకారుడు దేవరాజ్ ఇటీవల విద్యుత్‌ఘాతంతో మృతిచెందడం బాధాకరమని తెలియచేశారు. సహచర ఫుట్‌బాల్ క్రీడాకారులు దేవరాజ్ జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్‌ను నిర్వహించి దేవరాజ్‌ను స్మరించుకోవడం నిజమైన నివాళి అని తెలియచేశారు. పాల్గొన్న దేవరాజ్ తల్లిదండ్రులు కుమ్మరకుంట చిట్టిబాబు, సునీతలకు అతిథులు, క్రీడాకారులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు క్వాలిఫైడ్ రెఫరి గౌస్‌బాష రెఫరిగా వ్యవహరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు శేషు, రాము, ఫరూక్, మనోజ్, తేజ, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల్లో నారాయణ పాఠశాలల అద్భుత విజయాలు




**నెల్లూరు,మే24 ప్రభాతవార్త-విద్య** పోటీ పరీక్షలు, పబ్లిక్ పరీక్షలు ఇలా వేటిలో అయినా తమ విద్యార్థులు అద్భుతంగా రాణించి ప్రథమ ర్యాంకులు సాధించటం తమ కెంతో గర్వకారణమని నారాయణ విద్యాసంస్థల డీన్ రాయుడు పేర్కొన్నారు. శనివారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత మార్చిలో నిర్వహించిన పది పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో నారాయణ రెసిరెడ్షియల్ గర్ల్స్ హస్టల్,బాయ్స్ హాస్టల్ సిఓ విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనపరచటం జరిగిందన్నారు. ఉహాప్రతి రాష్ట్ర స్థాయిలో 600కి గానూ 599 మార్కులు, ముగ్గురు విద్యార్థులు 595కి పైగా మార్కులు సాధించగా 21మంది విద్యార్థులు 590 కంటే అధికంగా మార్కులు సాధించటం జరిగిందన్నారు. అలాగే 93మంది 580 మార్కులు, 232 మంది 550కంటే ఎక్కువ మార్కులు, 359మంది 500కింటే ఎక్కువ మార్కులు సాధించి సత్తా చాటారన్నారు. అలాగే తమ సిఓఎస్, గర్ల్స్ రెసిడెన్షియల్స్‌లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించటం జరిగిందన్నారు. విజేతలను విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి అభినందించారన్నారు.ఎజిఎం శ్రీవాసులురెడ్డి, ప్రిన్సిపాల్ నాగమణి, కిరణ్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన డ్రైన్ కాలువల పూడికతీత పనులు

### - కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మే 24 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో యుద్ధ ప్రాతిపదికన డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ తొలగింపు పనులను చేపడుతున్నట్లు కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు.పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం స్థానిక ట్రంకు రోడ్డు కోమల విలాస్‌పరిసర ప్రాంతాలలో గ్యాంగ్‌వర్క్ ద్వారా జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను కమిషనర్ పర్యవేక్షించారు. డ్రైను కాలువలో మురుగు నీటి ప్రవాహానికి అడ్డంకిగా శాశ్వత నిర్మాణాలను చేపట్టిన సమీపంలోని ఒక స్వీట్ షాపునకు 50 వేల రూపాయల జరిమానాను కమిషనర్ విధించారు. గ్యాంగ్ వర్క్ పూర్తయ్యేంతవరకు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని సంబంధిత ట్రాఫిక్ పోలీసు విభాగానికి కమిషనర్ సూచనలు జారీ చేశారు. భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలో పర్యటించారు. పెన్నానది రిటైనింగ్ వాల్ ఆనుకొని నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను కమిషనర్ గుర్తించి వాటిని తొలగించాల్సిందిగా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్ కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. టోకెన్ విధానం ద్వారా మాత్రమే ప్రజలకు ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. రీ సర్వే ద్వారా నగర వ్యాప్తంగా అన్ని భవనాలకు కొలతలు వేసి, అసెస్మెంట్ డిమాండ్లను నిర్దేశించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, సచివాలయ వార్డు అడ్మిన్ కార్యదర్శులు పరిశీలించాలని, సవరించిన పన్నుల సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం, ఇంజనీరింగ్ విభాగం, రెవెన్యూ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.